నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
మంగళవారం । 7 । మే । 2024 । పేజీలు : 10



# నేడు వరంగల్‌కు సీఎం రేవంత్ రెడ్డి రాక



హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 06, మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం(నేడు) వరంగల్ కు రానున్నారు. వరంగల్ లోక్ సభ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొననున్నారు. వరంగల్ తూర్పు లో ప్రచార కార్యక్రమం ముగించుకొని హనుమకొండ లోని వేయిస్తంభాల ఆలయానికి చేరుకుంటారు. అక్కడి నుండి ర్యాలీగా చౌరస్తా కు చేరుకుంటారు. అనంతరం జరిగే కార్నర్ మీటింగ్ లో ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు.

## అందుబాటులోకి చాట్ బాట్

### హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 06, మేజర్ న్యూస్: ఎన్నిలకు సంబంధించి పలు వివరాలను తెలుసుకునేందుకు జిల్లా ఓటర్ల కు వాట్సప్‌నకు సంబంధించిన చాట్ బాట్ ను అందుబాటులోకి తీసుక వచ్చినట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలి పారు. చాట్ బాట్‌ను ఉపయోగిం చేందు కు క్యూఆర్ కోడ్ గానీ 97045 60805 నెంబర్ ను సంప్రదిం చినట్లయితే ఓటర్ హెల్ప్ లైన్ తో పాటు ఎన్నికలకు సంబంధిం చిన వివరాలను తెలుసుకోవచ్చని అన్నారు మిగతా 2లో..




## కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో ఉద్యోగుల తొలగింపు

తెలుగు వాళ్లపై కక్ష కట్టిన గణేష్ ఏకోటెక్స్ ప్రైవేట్ లిమిటెడ్

ఒక్కొక్కరిని ఉద్యోగం నుంచి తొలగింపు

కంపెనీలో యూపీ, నేపాల్ వాళ్లకే ప్రాధాన్యత... తెలుగు వాళ్లపై నిర్లక్ష్యం

శ్రమదోపిడి పై ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఫైర్

2 లో





## దేవుడికే.. శఠగోపం...!

హేమాచల లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో దోపిడీ

నాభి చందనం, పూజా సామాగ్రి పేరుతో అక్రమ వసూలు

స్పందించని అధికారులు

2 లో

## కబ్జా గురవుతున్న కామారం చెరువు శిఖం

ఆందోళన వ్యక్తం చేస్తున్న గ్రామ ప్రజలు



ఆత్మకూర్ మే 06 (సూర్య న్యూస్): మండలంలోని కామారం చెరువు శిఖం భూమిని చెరువు చుట్టూ ఉన్న రైతు లు చెరువు శిఖం భూమిలోనే గతంలో ఆక్రమించుకున్నారని మిగతా 2లో..

# దేవుడికే.. శటగోపం...!

మంగపేట, మే 6, సూర్య (మేజర్ న్యూస్): ములుగు జిల్లా మంగపేట మండలంలోని శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహా స్వామి ఆలయంలో విధులు నిర్వహించే ఓ ఉద్యోగి భక్తుల దగ్గర నాభి చందనం, పూజా సామగ్రి పేరుతో సుమారు 5,600 రూపాయలు వసూలు చేసినట్టు పలు పత్రికల్లో ప్రకటనలు వచ్చినప్పటి సంబంధిత ఆలయ అధికారులు మాత్రం సదరు ఉద్యోగి మీద ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదు, రెండవ యాదగిరి గుట్టగా ప్రసిద్ధి గాంచిన మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహా స్వామి ఆలయంకి తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రల నుంచి సైతం స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలి వస్తారు. కానీ ఇదే అదునుగా తీసుకున్న ఓ ఉద్యోగి భక్తులను బురిడీ కొట్టించే ప్రయత్నం చేసి డబ్బులు వసూలు చేయగ ఈ తతంగం అంతా బట్ట బయలు అయింది. ఈ విషయం ఆలయ కార్య నిర్వహణ అధికారి దృష్టికి వెళ్లడంతో సదరు ఉద్యోగిని అడగగా తప్పించుకునేందుకు ఓ అర్చకుడు నాభి చందనం, పూజా సామగ్రి కోసం డబ్బులు వసూలు చేయమని చెప్పినాడని అందుకే భక్తుల నుంచి డబ్బులు వసూలు చేసినట్టు చెప్పినట్టు తెలిసింది. ఈ ఘటన గత నెల 20వ తేదీన జరినప్పటికి ఇటీవల పలు పత్రికలలో ప్రకటనలు వచ్చిన సంబంధిత అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు ఉంటున్నారని పలువురు భక్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు స్పందించి సదరు వ్యక్తి మీద చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

**దాని గురించి పూర్తి వివరాలు**
**తెలుసుకుని యాక్షన్ తీసుకుంటాం**
**-ఎస్ మహేష్ ఇంచార్జ్ ఈఓ**

సదరు ఉద్యోగికి మెమో జారీ చేసినట్టు తెలిసింది. కానీ గతంలో ఉన్న ఈఓ ఫోన్ స్విచ్ ఆఫ్ వస్తుంది. దీని గురించి పూర్తి వివరాలు రాలేదు వచ్చిన వెంటనే సదరు ఉద్యోగిపై చర్యలు తీసుకుంటాము.

## కబ్జా గురవుతున్న కామారం చెరువు శిఖం

ఆత్మకూర్ మే 06 (సూర్య న్యూస్): మండలంలోని కామారం చెరువు శిఖం భూమిని చెరువు చుట్టూ ఉన్న రైతు లు చెరువు శిఖం భూమిలోనే గతం లో ఆక్రమించుకున్నారని గ్రామ ప్రజలు వాపోతు న్నారు. గ్రామ ప్రజలు ఎన్నిసార్లు అధికారులకు తెలియజేసిన పట్టించు కోలేదని మరల గత పదిరోజుల క్రితం చెరువు శిఖం లో జేసీబీ లతో తుమ్మ పొదలు తొలగించి భూమిని చదును చేశారని, కాగా సోమవారం చెరువు బుర్ర మాత్తడి వద్ద భూమి ఉందంటూ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి హిటాచి లతో బావి త్రవ్విస్తుండగా గ్రామ ప్రజలు, ముదిరాజ్ సంఘం సభ్యులు తాసిల్దార్ కు ఫిర్యాదు చేశామని దీంతో వెంటనే అధికారులను స్పందించి బుకబ్జా దారులపై చట్ట రీత్యా చర్యలు తప్పవని పనులను ఆపివేశారని గ్రామస్తులు తెలిపారు.

# అందుబాటులోకి చాట్ బాట్

మొదటి పేజీ తరువాయి..
యాప్ లో మొదటగా హాయ్ అని సందేశం పంపించాలని సందేశం పంపిన వెంటనే వాట్సాప్‌లో ఓటర్ హెల్ప్ లైన్ , పిడబ్ల్యూడి హెల్ప్ లైన్, పోలింగ్ బూత్ వివరాలు అనే మూడు అప్షన్లు ఇవ్వబడతామని పేర్కొన్నారు. పిడబ్ల్యుడి హెల్ప్ లైన్ లో గూగుల్ లింకును ఉపయోగించి వీడియో కాల్ చేయడం ద్వారా ఎలక్షన్ కంట్రోల్ రూమ్ లోని అధికారులతో నేరుగా ప్రతి రోజు 11 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మాట్లాడే అవకాశం ఉందన్నారు. బదిరుల కోసం కంట్రోల్ రూమ్ లో సైన్ లాంగ్వేజ్ (సంజ్ఞల) ద్వారా సమాచారం తెలిపేందుకు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఎలక్షన్‌కు సంబంధించిన సందేశాలు, ఆకర్షణీయ మైన సెల్ఫీలను క్ష్వొటటజూజ్టీఙజు.జీ అనే వెబ్ సైడ్‌లో అప్లోడ్ చేయవచ్చునని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సదుపాయం అందుబాటులో ఉంటుందని, ఈ అవకాశాన్ని ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ సూచనల మేరకు ఓటర్ల సౌలభ్యం కోసం వరంగల్ ఎన్ఐటి విద్యార్థులు, అధ్యాపక బృందం స్వచ్ఛందంగా రూపొందించారని అధికారు లు పేర్కొన్నారు.

# నమ్మక ద్రోహానికి పెట్టింది పేరే కడియం శ్రీహరి

**కాంగ్రెస్ వాదులు ఇప్పటికైనా మేల్కొనండి**

**కడియం శ్రీహరి కారులో ఇప్పటికీ బీజేపీ జెండానే ఉంటుంది**



వేలేరు మే 06 సూర్య న్యూస్: స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి బలి అయ్యే నాయకురాలు సింగపూరం ఇందిర అని నమ్మకద్రోహానికి పెట్టింది పేరు కడియం శ్రీహరి అని బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు గోవింద సురేష్ ఆరోపించాడు. సోమవారం వేలేరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత పదేండ్లు గా ప్రజల్లోకి తీసుకెళ్లిన స్టేషన్ ఘన్పూర్ ఇౌన్చార్జి సింగపురం ఇందిరాకు వరంగల్ పార్లమెంట్ టికెట్ రాకుండా కడియం తన బిడ్డకు ఎంపీ టికెట్ తెచ్చుకున్నారని విమర్శించారు. కడియం అంటేనే గ్రూపు రాజకీయాలని, పార్టీలో అందరిని అనగా ద్రొక్కి అందలమెక్కే నాయకుడు కడియం అని ఆరోపించారు. స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గంలో దళితులకు దళిత బంధు పథకం రాకుండా అడ్డుకున్నది కడియం శ్రీహరి అని దళితుల ఎదుగుదలను ఓర్వలేని నాయకుడు కడియం అని విమర్శించారు. వేలేరు మండల అభివృద్ధికి కృషి చేసింది పల్లా రాజేశ్వర్ రెడ్డి మాత్రమేనని, మండల అభివృద్ధిలో కడియం పాత్ర శూన్యంమని పేర్కొన్నారు. బి ఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచి ఐదు నెలలు గడిచిన ఇప్పటివరకు ఏ అభివృద్ధికి శ్రీకారం చుట్ట లేదని పేర్కొన్నారు. కడియం కు దమ్ముంటే బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కృషితో గెలిచిన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి మళ్లీ గెలవాలని డిమాండ్ చేశారు.కడియం శ్రీహరి ద్రోహానికి ఇప్పటికే ప్రజలలో వ్యతిరేకత వచ్చిందని ప్రజలు చీపుర్లతో తగిన బుద్ధి చెపుతారు అన్నారు . ఇప్పటికైనా వేలేరు అభివృద్ధి ప్రదాత పల్లా రాజేశ్వర్ రెడ్డి పై విమర్శలు మానుకోవాలని లేదంటే వేలేరు మండల ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. కడియం కు దమ్ముంటే అభివృద్ధిలో పల్లా తో పోటీ పడాలని డిమాండ్ చేశారు. పదేళ్లు కాంగ్రెస్ పార్టీ కృషి చేసిన కార్యకర్తలను కాదని కడియం శ్రీహరి తన అనుచర వర్గానికే ప్రాధాన్యమిస్తరని, కడియం నమ్మకద్రోహం త్వరలోనే కాంగ్రెస్ పార్టీనాయకులకు తెలుస్తుందని అన్నారు. ఇప్పటికైనా ప్రజలు ఆలోచించి బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ సుధీర్ కుమార్ ను ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇట్ట బోయిన సంపత్ సూత్రపు సంపత్ బత్తుల శ్రీనివాస్ జోగు ప్రసాద్, కిరణ్ పాల్,కిరణ్, కొయ్యడ అశోక్, ఫారుక్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో ఉద్యోగుల తొలగింపు

**ఎమ్మెల్యే చొరవతో పనివేళలు**

**12 గంటల నుండి 8 గంటలకు కుదింపు**

**పనివేళలు తగ్గినప్పటి నుండి చిన్న కారణాలతో ఉద్యోగుల తొలగింపు**

**తమకు న్యాయం చేయాలని ఉద్యోగుల వేడుకోలు**

**ఉద్యగంలో చేరాలంటే ముందే రిజైన్ లెటర్ ఇవ్వాలి**



గీసుగొండ మే 6 మేజర్ న్యూస్ సూర్య :మండలంలోని శాయంపేట శివారులో 1200 ఎకరాల్లో ఏర్పాటు చేసిన కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కులోని గణేష్ ఎకోటెక్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ యాజమాన్యం కంపెనీ లో పనిచేస్తున్న తెలుగు ఉద్యోగుల పై నిర్లక్ష్యంగా వ్యహహరిస్తూ శ్రమదోపిడికి పాల్పడుతుందని అందులో డ్రైవర్ గా పనిచేసే రాజశేకర్ అనే ఉద్యోగి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ ఎకో టెక్స్ లో ఉద్యోగం చేస్తున్న తెలుగు వారిపై కంపెనీ యజమాన్యం కక్షగట్టి ఒక్కొక్కరిని ఉద్యోగం నుండి తొలగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.గణేష్ కంపెనీలో ఉద్యోగులు చేరినప్పుడు 12 గంటలు పని చేయాల్సిందిగా వారు ఒప్పందం కుదుర్చుకున్నారని, ఇదే విషయమై కంపెనీలో శ్రమదోపిడి జరుగుతుందని పరకాల ఎమ్మెల్యే రేవుర్ ప్రకాష్ రెడ్డి దృష్టికి వెళ్లగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి యజమాన్యంతో మాట్లాడి 12 గంటల నుండి పని వేళలు 8గంటలకు మార్చారు. ఇదే విషయాన్ని కంపెనీ యజమాన్యం దృష్టిలో పెట్టుకొని తెలుగువాళ్ళను తొలగించాలని ఒక్కొక్కరిని చిన్న చిన్న కారణాలతో ఉద్యోగం నుంచి తొలగించేస్తూ తమను రోడ్డున పడేశారని ఆవేదన వ్యక్తం చేశారు .ఇప్పటివరకు 8 మంది ఉద్యోగులను తొలగించారని, మరికొంత మందిని కూడా తొలగించడానికి ప్రయత్నిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు.గణేష్ ఎకో కంపెనీలో స్థానికులకు చోటు లేదని యుపి, నేపాల్ కు చెందిన వారు 850 మంది ఉద్యగం చేస్తున్నారని, తెలుగు వాళ్ళు 200 మంది మాత్రమే పని చేస్తున్నారని తెలిపారు. అకారణంగా తమను ఉద్యోగం నుంచి తొలగించారని , తొలగించిన తమకు సీనియార్టీ సర్టిఫికెట్ , సాలరీ పేస్లిప్ ఇవ్వమన్నా కూడా కంపెనీ వారు ఇవ్వడం లేదని తెలిపారు. నిర్లక్ష్యంగా మాట్లాడుతూ ఎం చేస్తారో చేసుకోమంటూ తమను వేధిస్తున్నారని అన్నారు.స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి చొరవ చూపి కంపెనీలో పనిచేసిన ఉద్యోగులకు అండగా ఉంటూ తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

# బోగస్ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్

**బిఆర్ఎస్ ప్రభుత్వం లేని లోటు స్పష్టంగా కనిపిస్తుంది**

**కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు ఓటుతో బుద్ధి చెప్పాలి**

**చల్లా ధర్మారెడ్డి పరకాల మాజీ ఎమ్మెల్యే**

గీసుగొండ మే 6 మేజర్ న్యూస్ సూర్య : పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బిజెపి పార్టీలకు ఓటుతో బుద్ధి చెప్పాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రజలను కోరారు.పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా సోమవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 16వ డివిజన్ పరిధిలోని ధర్మారం, జాన్ పాక, కీర్తినగర్, గరీబ్ నగర్ గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో గ్రామాల వారీగా సమావేశాలు నిర్వహించారు.ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, ఎజెండా లేకుండా మత రాజకీయాలు చేసే బీజేపీ పార్టీలకు పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. రాష్ట్రంలో నాలుగు నెలలకే బిఆర్ఎస్ ప్రభుత్వం లేని లోటు స్పష్టంగా కనిపిస్తోంద





న్నారు. ప్రజల ఆశీస్సులతో పదేళ్ల బిఆర్ఎస్ పాలన జనరంజకంగా సాగిందన్నారు.తెలంగాణ ద్రోహులైన కాంగ్రెస్,బిజెపి లకు ఎం దుకు ఓటు వేయాలని ప్రశ్నించారు.బోగస్ హామీలతో అధికారం దక్కించుకొని హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేసి ఇప్పుడు ఎలా ఓటు అడుగుతారని విమర్శించారు.ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని పిలుపునిచ్చారు.మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 16 డివిజన్ నుండి అత్యధిక మెజారిటీ ఇచ్చినట్టే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ కు మెజారిటీ వచ్చేలా కృషిచేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు విస్మరించడంతో ప్రభుత్వంపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని తెలిపారు.బిఆర్ఎస్ కు మద్దతు తెలపడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు.ప్రతి కార్యకర్త కాంగ్రెస్ మోసాలను ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సుంకరి మనీష శివకుమార్, డివిజన్ అధ్యక్షులు పోగుల సంజీవ,మాజీ మార్కెట్ చైర్మన్ చింతం సదానందం,మాజీ మార్కెట్ డైరెక్టర్ గోలి రాజయ్య, నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

---

# ఎండలో తిరగొద్దు

**ఇంట్లోనే ఉండండి**

**చిన్నారులు, వృద్ధులు బయటకు రావొద్దు**

**శరీరం డిహైడ్రేషన్ కాకుండా ద్రవపదార్థాలు తీసుకోవాలి**

**నిర్లక్ష్యం వహిస్తే ప్రాణాలకే ప్రమాదం**

**మేకల అర్చన మండల వైద్యాధికారి గీసుగొండ**

గీసుగొండ మే6 మేజర్ న్యూస్ సూర్య: గత కొన్ని రోజులుగా ఎండలు తీవ్రంగా పెరగడంతో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు పైగా నమోదవుతున్నాయని ప్రజలు బయటికి వెళ్లకుండా అప్రమత్తంగా ఉండాలని గీసుగొండ మండల వైద్యాధికారి మేకల అర్చన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ ఎండలు బాగా పెరిగినందున వృద్ధులు, చిన్నారులు బయటకు రాకుండా ఉండాలని, ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు ఉదయం పది గంటల నుండి సాయంత్రం ఆరు గంటల వరకు బయటకు వెళ్లకుండా ఇంట్లో ఉండడమే మంచిదని అన్నారు.అత్యవసర పరిస్థితుల్లో బయటికి వెళ్ళాల్సి వస్తే జాగ్రత్తలు తీసుకొని వెళ్లాలని, తెలుపు, పసుపు రంగు కాటన్ దుస్తులు మాత్రమే వాడాలని గొడుగు తీసుకెళ్లాలని సూచించారు. రోజు సుమారు ఆరు నుంచి ఎనిమిది లీటర్ల నీటిని తీసుకోవాలని తెలిపారు, వీలైనప్పుడు కొబ్బరి నీళ్లు, గ్లూకోజ్ వాటర్ తీసుకుంటే శరీరం డిహైడ్రేషన్ కాకుండా ఉంటుందని ఆమె సూచించారు. వడదెబ్బ తగిలినప్పుడు వ్యక్తి యొక్క దుస్తులు తొలగించి,చల్లని గాలి ప్రదేశంలో పడుకోబెట్టాలని, కొబ్బరి నీళ్లు, మజ్జిగ , జ్యూసు లాంటి ద్రవ పదార్థాలు అందించాలని, అత్యవసరమైతే ఆస్పత్రికి తీసుకెళ్లి ఫ్లూయిడ్స్ ఇవ్వాలని తెలిపారు.గీసుగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన రోగులకు ప్రతి ఒక్కరికి ఓఆర్ఎస్ పొడరు ప్యాకెట్లను అందిస్తున్నామని ఆమె తెలిపారు. గీసుగొండ పి.హెచ్.సి తో పాటు సబ్ సెంటర్ లో ఓఆర్ఎస్ పౌడర్ ప్యాకెట్స్ అందుబాటులో ఉంచామని అవసరం ఉన్నవారు తీసుకెళ్లాలని సూచించారు.



## ఓటు హక్కును ప్రతి ఒక్కరువినియోగించుకోవాలి

**టీఎస్ యు.టి.ఎఫ్ పిలుపు**




డోర్నకల్ మే 06: మేజర్ న్యూస్ (సూర్య) : ఉద్యోగులు ,ఉపాధ్యాయులు అందరు తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని టీఎస్ యుటిఎఫ్ డో ర్నకల్ మండల అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు ఎండి అబ్దు ల్అజీజ్, శివప్రసాద్ పిలుపునిచ్చారు సోమవారం ఖమ్మంలోని కేఎంసీలో డోర్నకల్ మండల ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వార వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పోస్టల్ బ్యాలెట్ ఓట్లు మన సమస్యల పరిష్కారానికి సూచిక అన్నారు.ఓట్లు వేయనట్లయితే మనం మన సమస్యలను పరిష్కరించుకో వడం విఫలమవుతామని ప్రభుత్వాలు పట్టించుకోని పరిస్థితి నెలకొంటుదాన్నారు. అందువల్ల ప్రతి ఒక్కరు విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకొని మన సత్తాను చాటు కుందాం ప్రజాస్వామ్యాన్ని రక్షించుకుందాం అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జిల్లా నాయకులు సోమనబోయిన శ్రీను ,కాసు.మారెడ్డి,తుమ్మ. వెంకటప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇండిపెండెంట్ అభ్యర్థి గనిపాక ఇంటింటి ప్రచారం



గీసుగొండ మే6 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని 16 వ డివిజన్ ధర్మారంలో ఇండిపెండెంట్ వరంగల్ ఎంపీ అభ్యర్థి గనిపాక ప్రదీప్ ప్రచారంలో వేగం పెంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రచారంలో భాగంగా ప్రజలను కలుసుకొ న్నానని, ప్రజాసమస్యలు తెలిసిన తనకు ఓటు వేయాలని ,తన గుర్తు 'చెరుకు రైతు' కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు .తనకు ఒక అవకాశం ఇచ్చి గెలిపిస్తే వరంగల్ ను అన్ని రంగాలుగా అభివృద్ధి చేస్తానని, డబ్బుకు మద్యానికి లోను కాకుండా నిజాయితీపరులకు ఓటు వేయాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో అరుణ్, శివకుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 17వ డివిజన్ లో కావ్య గెలుపు కోసం ప్రచారం



గీసుగొండ మే6 మేజర్ న్యూస్: మండలంలోని 17 డివిజన్ లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కావ్య గెలుపు కోసం కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు.ఈ సందర్భంగా మైనార్టీ సెల్ జిల్లా నాయకులు ఎం.డి జానీ మాట్లాడుతూ కొండా దంపతులు , రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాలమేరకు డివిజన్ లో కావ్య గెలుపుకోసం ప్రచారం నిర్వహించినట్లు తెలిపారు.కేంద్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ప్రజలకు న్యాయం జరుగుతుందని, దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఎంపీ అభ్యర్థి కావ్య ను అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో ఆదర్శనగర్ గ్రామపార్టీ అధ్యక్షులు రావుల యాదగిరి,షేక్ దస్తగిరి,ఎం.డి రహీం తదితరులు పాల్గొన్నారు.

## కావ్య గెలుపు కోసం ఇంటింటి ప్రచారం



గీసుగొండ మే6 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని కొండా దంపతుల స్వగ్రామం వంచనగిరి గ్రామంలో వరంగల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను గెలిపించాలని కోరుతూ ఎంపీటీసీ సారంగపాణి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండా దంపతులు ,ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు వంచనగిరి గ్రామంలో కడియం కావ్య గెలుపు కోసం ప్రచారం నిర్వహించినట్లు తెలిపారు కాంగ్రెస్ ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలకు వివరిస్తున్నామని ,ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందని అన్నారు.కావ్య ను గెలిపించడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారని , బీజేపీ, బిఆర్ఎస్ మాటలు ప్రజలు నమ్మడం లేదని ఆయన అన్నారు

## ఐపీఎస్ ర్యాంకర్ కిరణ్ ను అభినందించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



గీసుగొండ మే6 మేజర్ న్యూస్ సూర్య : ఇటీవల విడుదల చేసిన సివిల్స్ లో 568 వ ర్యాంక్ సాధించి ఐపీఎస్‌కి సెలెక్ట్ అయిన వరంగల్ జిల్లా గీసుగొండ మండలం అనంతారం గ్రామానికి చెందిన సంయిపు కిరణ్ ను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అభినందించారు.పరకాల నియోజకవర్గం అధికార ప్రతినిధి చాడ కొమురా రెడ్డి మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నరు

## వరంగల్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య గెలుపు ఖాయమైంది

### కూడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి



ఆత్మకూర్, మే06, (సూర్య న్యూస్): పార్లమెంటు అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న కడియం కావ్య గెలుపు ఖాయం అయిందని కూడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి అన్నారు. సోమవారం ఉదయం ఆత్మకూరు మండలం లో ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ ద్వారా తెలంగాణ బాగుపడుతుందని, అదేవిధంగా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టబోతుందని తద్వారా దేశంలో సుస్థిర పాలన అందించబడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్, మండల మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షులు బయ్య తిరుపతి, కాంగ్రెస్ జిల్లా నాయకులు రేవూరి రణధీర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు భయ్యా కుమారస్వామి, బరుపట్ల కిరీటి, తరుగుల సందీప్ ,నాగేల్లి సామెల్, కోల రమేష్, మహమ్మద్ ఖాజా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం కాపాడటమే బిఎస్పీ లక్ష్యం



### బి.ఎస్.పిఎంపీ అభ్యర్థి కోనేటి సుజాత

నెల్లికుదురు మే 6 మేజర్ న్యూస్(సూర్య): స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు గడిచిననిరుపేద అట్టడుగు కులాలనుపట్టించుకునే నాధుడే కరువయ్యాడని ఇప్పటికైనా నిరుపేద కుటుంబాలుగుర్తించబడాలంటే రాజ్యాంగాన్ని కాపాడడమే బిఎస్పీ లక్ష్యంగా ముందుకు సాగుతామనిఎంపీ అభ్యర్థి కోనేటి సుజాత అన్నారు. సోమవారం మండలంలోని శ్రీరామగిరి,ఎర్రబెల్లి గూడెంగ్రామాలలో ఎంపీ అభ్యర్థి సుజాతఇంటింటికి తిరుగుతూనిరుపేదల పక్షాననిరుపేదయువతి పోటీ చేస్తుందని,ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి ఏనుగు గుర్తుకు ఓటేసి పేద సామాజిక వర్గాలఅభివృద్ధిని ప్రోత్సహించాలని ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆమెమాట్లాడుతూ76 ఏళ్ళు గడిచినదొరలు,నాయుడులు,యలమలు,రెడ్లు ఎంతమంది పరిపాలించినఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలకుఎటువంటి న్యాయం చేయలేదని, ఎరకలనుఅసలుపట్టించుకోలేదనిఅన్నారురాష్ట్రంలో ఎరుకలు ఎనిమిది లక్షలపై చీలుకేఉన్నారని వారిలో ఎంత మందికి ఉద్యోగాలు ఇచ్చారని ప్రశ్నించారు. మేమెంత మాకెంత రిజర్వేషన్లు అనే నినాదంతో పోరాటం చేసిఆ హక్కును సాధించుకుంటామని అన్నారు.కార్యక్రమంలోబి ఎస్ పిపార్లమెంట్



ఇంచార్జ్ దార్ల శివరాజ్,జిల్లా అధ్యక్షులుఈసంపెల్లి ఉపేందర్,ప్రధాన కార్యదర్శి ఎడ్ల శ్రీను,ఈసీ మెంబర్ తప్పెట్లచాణక్య,మండల నాయకులు గాజుల నవీన్, ఆరేపల్లి రాంబాబు,నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## వేసవి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా యువజన ,క్రీడల శాఖ అధికారి చిర్ర రఘు గౌడ్

గణపురం మే 06 మేజర్ న్యూస్ సూర్య:వేసవి క్రీడల శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా యువజన ,క్రీడల శాఖ అధికారి చిర్ర రఘు అన్నారు. సోమవారం గణపురం మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో నిర్వహిస్తున్న సమ్మర్ కోచింగ్ క్యాంప్ నీ ఆయన పరిశీలించారు.వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తల పై పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలం సందర్భంగా జిల్లా లో సమ్మరు కోచింగ్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందన్నారు.క్రీడల వల్ల మానసికంగా ,శారీరకంగా దృఢంగా తయారవుతారని యువకులు,విద్యార్థులు సమ్మర్ కోచింగ్ క్యాంపులను వినియోగించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్యాంపు కోచ్ మాడిశెట్టి రవీందర్ సీనియర్ ప్లేయర్లు అశోక్, వెంకన్న ,సారంగపాణి ,శ్రీనివాస్, కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి గెలుపు కోరుతూ ఇంటింటా ప్రచారం



మహబూబాబాద్, టౌన్, మే 06, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ మున్సిపాలిటీ కేంద్రంలోని 15 వ వార్డు ఆర్టీసీ కాలనీలో తెలంగాణ టీపీసీసీ ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపు కోరుతూ సోమవారం నాడు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వెంకట్ నాయక్ మాట్లాడుతూ బలరాం నాయక్ గతంలో ఎంపీగా పనిచేసి కేంద్ర మంత్రివర్యులుగా కొనసాగి అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేశారని. మన మహబూబాబాద్ ప్రాంతంలోని 365 జాతీయ రహదారి, ఏకలవ్య రెసిడెన్షియల్ స్కూల్స్, ఐటీడీఏ పరిధిలోని ఏజెన్సీ గ్రామాలకు రోడ్డు నిర్మాణాలు, కల్వర్టు నిర్మాణాలు, మలిదశ తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర వహించి పార్లమెంటులో తెలంగాణ బిల్లు వచ్చిన సందర్భంలో కీలకంగా వ్యవహరించారు అన్నారు అంతేకాకుండా మహబూబాబాద్ రైల్వే స్టేషన్ నుండి వెళ్లే గోదావరి, కోణార్క్ ,మణుగూరు సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ రైళ్లను హాల్టింగు చేయించారని ఇవే కాకుండా ఇంకా అనేక మైనటువంటి అభివృద్ధి కార్యక్రమాలను చేశారని అన్నారు మహబూబాబాద్ పార్లమెంటరీ సభ్యునిగా మన బలరాం నాయక్ ని భారీ మెజారిటీతో గెలిపించవలసిందిగా ఇంటింటి ప్రచారంలో వివరించారు. ఈ ప్రచార కార్యక్రమంలో మహబూబాబాద్ మాజీ జెడ్పిటిసి సభ్యులు జిన్నా రెడ్డి పద్మజ , ఎస్.కె చాంద్, ఎస్.కె గపూర్ , చెన్నూరి విజయలక్ష్మి, గుగులోతు మమతా సుభాష్ నాయక్, కుమ్మరి మహేష్ ,కనకటి విజయ్, బోడా రాము, పల్లపు అశోక్, గాంధీ, దుర్గేష్, ఇంకా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

Format C-1

*(for candidate to publish in Newspapers, TV)*

**Declaration about criminal cases**

*(As per the judgment dated 25th September,2018,of Hon'ble Supreme Court in WP (Civil)No. 536 of 2011 (Public Interest Foundation &Ors. Vs. Union of India &Anr.)*

**Name and address of candidate: Shri.Balaram Naik Porika, residing at H.NO.6-1-108/15/34/C, N.G.O.'S COLONY, MAHABUBABAD TOWN MANDAL & DISTRICT-506101.**

Name of political party: **Indian National Conress**

*(Independent candidates should write"Independent" here)*

Name of The Election : **GENERAL ELECTIONS TO THE HOUSE OF THE PEOPLE (LOKSABHA) - 2024 from 16- Mahabubabad (ST) Parliamentary Constituency.**

I,**Balaram Naik Porika**, a candidate for the above mentioned election, declares for public information the following details about my criminal antecedents:

A.PENDING CRIMINAL CASES

| Sl.No. | Name of the court | Case No. and Date | Status of Case (s) | Sections of Acts concerned and brief description of offences |
|---|---|---|---|---|
| 1 | 11th Additional Metropolitan Magistrate. Kukatpally M. M. Court | STCNo.2091/2020 | No Charges Framed | 138/NI Act |
| 2 | 17th Additional Metropolitan Magistrate Court Saidapet-Chennai | CC. No.412/2021 | No Charges Framed | 363,384,385,386,387 and 506(2) of IPC |
| 3 | Principal Judicial First class Magistrate Mahabubabad | CC No.102/2019 | No Charges Framed | 188,341and 149 of IPC |
| 4 | Principal judicial first class magistrate court, Mahabubabad | CC.No. 156/2021 | No Charges Framed | 143,147,149,186,188 AND341 IPC |
| 5 | JFCM EXIMS CASES MANORANJAN COMPLEX, NAMPALLY, Hyderabad | CC.No. 43/2024 | No Charges Framed | 143,145,147,149,120(B),341,336,427,435,152,153,353 AND 506 OF IPC AND SEC 3 OF PDPP Act |
| 6 | Ghanpur (W), POLICE STATION | FIR No.89/2012 | No Charges Framed | 188 OF IPC |

B.Details about cases of conviction for criminal offences

| Sl. No. | Name of Court& date(s)of order(s) | Description of offence(s) punishment imposed & | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| 1. | NOT APPLICABLE | NOT APPLICABLE | NOT APPLICABLE |

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

Sd/-BALARAM NAIK PORIKA

INDIAN NATIONAL CONGRESS PARTY, 16 – MAHABUBABAD (ST) PARLIAMENTARY CONSTIUENCY ,

TELANGANA STATE.

## బలరాం నాయక్ గెలుపు కోసం
# ఇంటింటా ప్రచారం



మరిపెడ, మే 06,మేజర్ న్యూస్(సూర్య):మరిపెడ మండల కేంద్రంలోని భూక్య తండా గ్రామపంచాయతీ మాలోత్ తండాలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఇంటింట ప్రచారం కార్యక్రమంలో భాగంగా మాలోత్ బీక్కు నాయక్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపునకు ప్రతి ఒక్కరు కృషి చేయా లన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలు పత్రాలను ప్రజలకు వివరిస్తూ,గత అసెంబ్లీ ఎన్నికల కంటే భారీ మెజార్టీ గ్రామపంచాయతీ నుండి ఇవాళనారు.ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందని ఎంపీగా గెలిపించడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారన్నారు. టిఆర్ఎస్ మాటలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ పథకాలను ఒక్కొక్కటిగా వివరిస్తూ ముందుకు సాగారు పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీగా బలరాం నాయక్ గెలిస్తే గ్రామపంచాయతీ మరింత అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాలోత్ ఆలు నాయక్,సిరి నాయక్ యకు,భావుసింగ్, మంగిలాల్ ,రామన్న ,కళ్యాణ్,రవీందర్,పాల్గొన్నారు.

# బలరాంనాయక్ గెలుపు ఖాయం

## చెన్నారావుపేట కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట రమేష్



చెన్నారావుపేట మే 6 (సూర్య మేజర్ న్యూస్): మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ గెలుపు ఖాయం అని చెన్నారావుపేట మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, లింగాపురం మాజీ సర్పంచ్ తప్పెట రమేష్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో సోమవారం ఇంటి ఇంటికి ప్రచారం నిర్వహించి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలతో పాటు కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే ప్రజలకు చేసే అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి చేయి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బలరాంనాయక్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప్పరపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు వట్టె తిరుపతి రెడ్డి, అందె వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ బల్గూరి నరేందర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ కాసాని రమేష్, సీనియర్ నాయకులు సుదన్ రెడ్డి, వట్టె శ్రీనివాస్ రెడ్డి, గుళ్ళపెల్లి రమేష్, కత్తి సాంబయ్య, దొనకొండ కర్ణాకర్ రెడ్డి, బీరం సాంబరెడ్డి, సమ్మెట బిక్షపతి, యాకుబ్, బొమ్మెర కొమ్మాలు, కాసాని బాబు, గుళ్ళపెల్లి స్వామి, పులి సారయ్య, కుంట తిరుపతి, కుక్కల ఆగయ్య, కుక్కల రజినీకాంత్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# వరంగల్ పార్లమెంటు సీటును బిజెపి కైవసం చేసుకుంటుంది

### బిజెపి మండల అధ్యక్షులు బలవంతుల రాజు



ఆత్మకూర్ మే 06, (సూర్య న్యూస్): వరంగల్ పార్లమెంట్ సీటును బిజెపి కైవసం చేసుకుంటుందని ,అభ్యర్థిగా పోటీచేసే ఆరూరి రమేష్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని ఆత్మకూరు మండలం బిజెపి అధ్యక్షులు బలవంతుల రాజు అన్నారు. సోమవారం ఆత్మకూరు మండల కేంద్రంలో మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు బలవంతుల రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల కోఆర్డినేటర్ మేకల రాజా వీరు, జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్ హాజరై మాట్లాడుతూ మే 13న జరగబోయేటువంటి పార్లమెంట్ ఎన్నికలలో మన అభ్యర్థి ఆరూరి రమేష్ కు అత్యధికంగా ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ నెల 8న జరగబోయేటువంటి భారీ బహిరంగ సభ నరేంద్ర మోడీ బహిరంగ సభ విజయవంతం కోసం జన సమీకరణ మండలంలోని వివిధ గ్రామాల నుండి వచ్చినటువంటి కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఉప్పుగళ్ళ శ్రీకాంత్ రెడ్డి ఆర్టిఐ జిల్లా కన్వీనర్ శ్రవణ్ కుమార్ ఓబీసీ జిల్లా కార్యదర్శి సముద్రాల రవి బీజేవైఎం అధికార ప్రతినిధి సాయి కృష్ణ మండల ఉపాధ్యక్షులు గట్టు వేణు మండల కార్యదర్శులు రవ్వ శివప్రసాద్ భయపడి మరియు వివిధ గ్రామాల భూత అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఐలోని మల్లన్నకు రుద్రాభిషేకం రుద్ర హోమం

అయినవోలు మేజర్ న్యూస్ సూర్య మే (6 ): హనుమకొండ జిల్లా అయినవోలు మండల కేంద్రంలోని సుప్రసిద్ధ ప్రసిద్ధిగాంచిన శైవ క్షేత్రం శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవస్థానము నందు సోమవారం పర్వదినాన మాసశివరాత్రి సందర్భంగా శ్రీ స్వామివారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం రుద్ర హోమం,శ్రీ స్వామి వారి కళ్యాణం,ఒగ్గు పూజరులచే పెద్ద పట్నం కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో దేవాలయ ఉప ప్రధాన అర్చకుడు పాతర్లపాటి రవీందర్ ముఖ్య అర్చకులు అయినవోలు మధుకర్ శర్మ వేదపండిట్ గట్టు పురుషోత్తం శర్మ అర్చక సిబ్బంది భక్తులు పాల్గొన్నారు,







# బాధితుల సమస్యలపై వెంటనే స్పందించాలి: జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



భూపాలపల్లి రూరల్ మే, 06 మేజర్ న్యూస్ సూర్య:బాధితుల సమస్యలపై వెంటనే స్పందించాలని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరేతెలిపారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో సోమవారం ప్రజా దివస్ కార్యక్రమంలో భాగంగా ఆయన 12 మంది బాధితుల ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ సమస్యలతో పోలీసుల ను ఆశ్రయించే బాధితుల సమస్యలను నేరుగా తెలుసుకో వడం ద్వారా సమస్యలను త్వరగా పరిష్కరించవచ్చని అన్నారు. ఫిర్యాదులను సంబంధిత పోలీస్ స్టేషన్ అధికా రులకు ఫోన్ ద్వారా మాట్లాడి ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. బాధితులతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని బాధితులకు పోలీస్ స్టేషన్లో మాలిగా వసతులు కల్పించాలని తెలియజేశారు.

# కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు

### డిసిసి అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చంద్రారెడ్డి

### కాంగ్రెస్ విజయమే లక్ష్యంగా సన్నాహక సమావేశాలు

నెల్లికుదురుమే 6 మేజర్ న్యూస్(సూర్య): పార్లమెంట్ ఎన్నికలలో విజయం కాంగ్రెస్దే అని గ్రామాలలోకార్యకర్తలు నాయకులు కాంగ్రెస్లో చేరుతున్నారని డిసిసి అధ్యక్షులుజెన్నారెడ్డి భరత్ చంద్రారెడ్డి అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని అమూల్య గార్డెన్స్ లోఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులుగొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ అధ్యక్షతనడిసిసి అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చంద్రారెడ్డి మునిగలవీడునుండి చేరిన వారికికాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం ఎమ్మెల్యేభూక్య మురళి నాయక్ తో కలిసిభరత్ చంద్ర రెడ్డిమాట్లాడుతూ శాసనసభ ఎన్నికలకు మెజారిటీఇచ్చినట్లుగానే పార్లమెంట్ ఎన్నికలలో ఎంపీ అభ్యర్థిబలరాం నాయక్ కి అత్యధిక మెజారిటీ ఇచ్చి గెలిపించాలనిఅన్నారు.కాంగ్రెస్ గెలుపునుఅడ్డుకునేవారునానావిధాలుగా ప్రయత్నిస్తూఉంటారని,అలాంటి వాటి కి లొంగకుండాకాంగ్రెస్ ఓటమి కోరుకునే వారికిసరైన గుణపాఠం చెప్పాలని అన్నారు.చేరిన వారిలో ఇసంపెల్లి మల్లయ్యటిఆర్ఎస్ కార్యవర్గ సభ్యులు,బీసీ సంఘం జిల్లా కార్యదర్శి గట్టు ప్రభాకర్,దప్పేట శ్రీను,దుస్స శ్రీను,కొమ్మనబోయిన మల్లయ్య,గుండెబోయిన వెంకటయ్య,ఉప్పర బోయిన వెంకటయ్య, వెంకన్న,ఎల్లన్న,గంగరాజు,వీరయ్యతధితరులు చేరారు.ఈ కార్యక్రమంలోబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదవ రెడ్డి,సత్యపాల్ రెడ్డి,వైస్ ఎంపీపీ జెల్లా వెంకటేష్ ,డిసిసి ఉపాధ్యక్షులుబాలాజీ నాయక్,మాజీ జెడ్పిసిహెచ్ వెంకటేశ్వర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు ఇసంపల్లి వెంకటేష్,నాయకులుపట్నం శెట్టి నాగరాజు,తదితర మండల నాయకులు ఉన్నారు.





# డోర్నకల్ కాంగ్రెస్ కంచుకోట



### ఎన్నికల్లోకాంగ్రెస్ దే పై చేయి
### మెజారిటీలో మనమే ముందుండాలి
### మండలంలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్న
### డోర్నకల్ శాసనసభ్యులు రామచంద్రునాయక్

డోర్నకల్ మే 6: మేజర్ న్యూస్ (సూర్య): డోర్నకల్ మండలంలో పెరుమాళ్ళ సంకీస,చిలుకోడు, గొల్లచర్ల గ్రామ పంచాయతీలు మరియు వాటి పరిధిలోని తండాల్లో గడప గడప తిరుగుతూ విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహించిన డోర్నకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్,డాక్టర్ రామచంద్రునాయక్ గ్రామాల్లో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ అందరూ ఐకమత్యంగా ఉండి కాంగ్రెస్ పార్టీ మహబూబాద్ ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు.రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని కోరారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అంటేనే త్యాగాల పార్టీ అని,భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ అని పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ ఆరోగ్య శ్రీ, రైతులకు ఉచిత విద్యుత్, లక్ష రూపాయల పంట రుణమాఫీ, డ్వాక్రా రుణాలు, పేద ప్రజల అభివృద్ధి కొరకు ఎన్నో అత్యుత్తమ పథకాలు రూపొందించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం నిత్యావసర సరుకుల ధరలు,ఇంధనం ధర పెంచి, జి.ఎస్టీ ద్వారా పేదల నడ్డి విరుస్తూ, ఆదాని, అంబానీ లాంటి కార్పొరేట్ వ్యక్తుల చేతిలో దేశం యొక్క భవితవ్యాన్ని తాకట్టు పెట్టారని అన్నారు. మతం పేరుతో విద్వేషాలను రెచ్చగొడుతూ భారత దేశ భవిష్యత్తును నాశనం చేస్తున్నారని అన్నారు. ప్రతి ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తా అని గద్దెనెక్కిన బీజేపీ పార్టీ, ప్రధాని అయి పదేండ్లు కావొస్తున్నా నోటిఫికేషన్ ఇవ్వకుండా చోద్యం చూస్తోందని బిజెపి, బిఆర్ఎస్ పార్టీలను బొంద పెట్టాలని కోరారు.కార్యకర్తలతో నాయకులతో మహిళా మండలతో మాట్లాడుతూ మీయొక్క గ్రామాలలో ప్రతి వార్డు నుండి పది పది మందిగా గ్రూపులుగా ఏర్పడి విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తలను నాయకులను గుండెల్లో పెట్టి చూసుకుంటామని అలాగే వారికి తగిన ప్రాధాన్యత కల్పిస్తామని వ్యాఖ్యానించారు. ఈ ఐదు రోజులు ప్రతి ఒక్క నాయకుడు కార్యకర్త కాంగ్రెస్



పార్టీ ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ గారి కోసం కష్టపడి పని చేయాలని అలాగే ఇక్కడ మీరు వేసే ప్రతి ఓటు కేంద్రంలో రాహుల్ గాంధీ గారు ప్రధానమంత్రి అయ్యేవిధంగా భారీ మెజార్టీని వచ్చే విధంగా ప్రచారం నిర్వహించాలని పేర్కొన్నారు ఎవరు గాని ఇలాంటి గ్రూపులు కట్టకుండా అపోహలకు పోకుండా కొత్త పాత విభేదాలు లేకుండా కలిసికట్టుగా అందర్నీ కలుపుకొని పనిచేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ యొక్క అభ్యర్థి బలరాం నాయక్ కు, కేంద్రంలో రాహుల్ గాంధీ కి ఒక్క అవకాశం ఇచ్చి గెలిపించాలని కోరారు.గెలిచిన వెంటనే ఇప్పుడు ఉన్నటువంటి బిఆర్ఎస్ ప్రభుత్వం 100 రోజుల ఉపాధి హామీ పథకం పనులను 40 రోజులుగా కుదింపు చేసిన చర్యలు మీకు తెలిసినవే నాని , కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రాగానే ప్రతి ఉపాధి హామీ పథకం కింద 400 రూపాయలను చెల్లిస్తుందని తెలిపారు. దేశానికి ప్రధాన మంత్రి రాహుల్ గాంధీ కావాలంటే ప్రతీ ఒక్కరూ చేతి గుర్తుకు ఓటు వేసి బలరాంనాయక్ ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు జిల్లా నాయకులు రవీందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు జగదీష్,గౌరవ అధ్యక్షులు ఉపేందర్ గౌడ్, వివిధ గ్రామల పార్టీ అధ్యక్షులు,గ్రామ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మహిళామణులు ,యూత్ నాయకులు తదితరులకు పాల్గొన్నారు.

# దేశం భవిష్యత్తులో అభివృద్ధి చెందాలంటే బిజెపితోనే సాధ్యం

### జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు పైండ్ల శ్రీనివాస్



మహబూబాబాద్, టౌన్, మే 06, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ పట్టణంలోని బిజెపి కార్యాలయం లో జిల్లా ఓబీసీ మోర్చ అధ్యక్షులు పైండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ గత పది సంవత్సరాల క్రితం ప్రజలు అందించిన ఆశీస్సులతో అంత్యోదయ మూలసూత్రంతో దేశంలోని అట్టడుగు స్థాయి ప్రజలను ప్రధాన జీవన స్రవంతిలో చేర్చాలన్న లక్ష్యంతో సబ్కా సాత్, సబ్కా వికాస్ సబ్కా విశ్వాస్, సబ్కా ప్రయాస్, స్ఫూర్తితో పేదల కష్టాలను తగ్గించి వారి జీవితాలను సుఖమయం చేసిన ఘనత మోడీ ప్రభుత్వానికే దక్కిందని చాలా కాలం క్రితమే మన దేశంలో పేదరిక నిర్మూలన నినాదాలు వచ్చాయిని అయినా కూడా పేదరిక నిర్మూలన కాలేదని పేదరిక నిర్మూలన పేరుతో ప్రతిపక్షాలు రాజకీయం చేశాయనికానీ అందుకు ఎలాంటి కార్యాచరణ విధానాన్ని రూపొందించలేదని అన్నారు. దేశంలోని పేదలు యువత రైతులు మహిళలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని మా నమ్మకంని పేదల సంక్షేమం మహిళా సాధికారత యువత ఉద్ధరణ రైతుల ఆత్మగౌరవం సంబంధించి నేటి దేశంలో సరికొత్త అధ్యాయం మొదలైందని అన్నారు. చంద్రయాన్ త్రి చందమామపై త్రివర్ణ పతాకాన్ని ఎగరావేసిందని జి20 అధ్యక్షత విజయవంతమవడం ప్రపంచానికి మార్గ నిర్దేశం చేసిందని అన్నారు. పార్లమెంటు మరియు అసెంబ్లీ లో మహిళలకు 33% రిజర్వ్ చేయడం దేశ మహిళలకు వారి హక్కులను ఇచ్చిందని ఇదే కాకుండా రైలు రోడ్లు విమానాశ్రయాలు విద్యాసంస్థలు సాంకేతిక కేంద్రాలు సరిహద్దు భద్రత అంతర్జాతీయ సంబంధాలు ఇలా ప్రతి విషయంలోనూ భారతం దేశం పురోగమిస్తుంది ఇవన్నీ దేశ ప్రజల ఆకాంక్షలు ఆశీస్సులతోనే సాధ్యమయ్యాయి అన్నారు. భవిష్యత్తులో కూడా భారతదేశంలో అభివృద్ధికి భారతీయ జనతా పార్టీ మాత్రమే సాధ్యమని అందుకూనందు ప్రజలంతా భారతీయ జనతా పార్టీ అభ్యర్థి విద్యావంతుడు ఈ ప్రాంతం పై ప్రాంత సమస్యలపై పూర్తి అవగాహన కలిగిఅభివృద్ధి చేయాలని దృఢసంకల్పం కలిగిన అభ్యర్థి అజ్మీర సీతారాం నాయక్ ని భారీ మెజారిటీ తోటి గెలిపించి పార్లమెంటు పంపవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.



### బలరాం నాయక్ గెలుపు
### కోరుతూ విస్తృత ప్రచారం

కురవి మే 6, మేజర్ న్యూస్ (సూర్య): డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ జాటోత్ రాంచందర్ నాయక్ ఆదేశాల మేరకు మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బలరాం నాయక్ గెలుపు కోరుతూ మోదుగుల గూడెం కాంగ్రెస్ పార్టీ యువనేత దయ్యాల శ్రీధర్ ఆధ్వర్యంలో గ్రామంలో విస్తృత ప్రచారం నిర్వహించారు.ప్రచారంలో భాగంగా ఉపాధి హామీ కూలీలతో యువత మమేకమై కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న 6 గ్యారంటీలను వివరించారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ యువ నాయకులు ఐలి జంపన్న, మాద శ్రీకాంత్, కటకం నిరంజన్, అనబత్తుల వెంకటేష్, దేవన బోయిన లింగన్న, బస్వ మనోహర్, కుంట శ్రీనాథ్, రాచకొండ విజయ్, కోడి నాగేశ్వరరావు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.2

### టైలరింగ్ శిక్షణ పూర్తి చేసుకున్న
### విద్యార్థులకు సర్టిఫికెట్స్ బహూకరణ



హనుమకొండ టౌన్, మే6, మేజర్ న్యూస్ : గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 4వ డివిజన్ లోటస్ కాలనీ పెద్దమ్మగడ్డలో సిరి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు డాక్టర్ పరికి సుధాకర్ ఆధ్వర్యం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా వరంగల్ జిల్లా సిడబ్ల్యూసి చైర్ పర్సన్ వసుధ విచ్చేసి సిరి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 3నెలల ఉచిత శిక్షణ పొందిన అభ్యర్ధులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా వసుధ మాట్లాడుతూ మహిళలు స్వశక్తితో ఆర్థిక స్వలంబన పొందేందుకు సిరి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్ పద్మ,మౌనిక, సుప్రజ,సుజాత,సనా,అనూష,ప్రవలిక తదిధరులు పాల్గొన్నారు.

### తెలంగాణ ప్రదేశ్ లీగల్ సెల్
### కన్వీనర్‌గా నిమ్మరబోయిన నవీన్



నర్సింహుల పేట మే 6 సూర్య మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రదేశ్ లీగల్ సెల్ కన్వీనర్ గా నిమ్మరబోయిన నవీన్. మండలంలోని ముంగిమడుగు నరసింహపురం బంజర గ్రామానికి చెందిన నవీన్ నిమ్మరబోయిన నియమిస్తూ తెలంగాణ ప్రదేశ్ లీగల్ సెల్, హ్యూమన్ రైట్స్ మరియు ఆర్టిఐ డిపార్ట్మెంట్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ గారు ఉత్తర్వులు జారీ చేసినారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ తన మీద నమ్మకంతో తనకు ఈ బాధ్యతలు అప్పగించిన జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాహుల్ గాంధీ గారికి మరియు తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి తెలంగాణ ప్రదేశ్ లీగల్ సెల్ హ్యూమన్ రైట్స్ డిపార్ట్మెంట్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ గారికి కృతజ్ఞతలు తెలిపారు.

# పకడ్బందీగా ఈవీఎంల కమిషనింగ్‌ను పూర్తిచేయాలి

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, మే 06, మేజర్ న్యూస్: ఈవీఎంల కమిషనింగ్ ను అత్యంత జాగ్రత్తగా, పకడ్బందీగా పూర్తిచేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పేర్కొన్నారు. లోక్ సభ ఎన్నికల పోలింగ్ మే 13 న జరగనున్న నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో జరుగుతున్న ఈవీఎం, వీవీ ప్యాట్ ల కమిషనింగ్ ప్రక్రియను ఉప ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పింకేశ్ కుమార్ తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పరిశీలించారు. ఈ సందర్భంగా బ్యాలెట్ యూనిట్లు, వీవీ ప్యాట్లలో బ్యాలెట్ పేపర్, అభ్యర్థులకు కేటాయించిన ఎన్నికల గుర్తులను అమరుస్తున్న తీరును పర్యవేక్షించారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా కమిషనింగ్ ప్రక్రియను జాగ్రత్తగా నిర్వహించాలని ఎన్నికల అధికారి, కలెక్టర్ సూచించారు. పోలింగ్ కేంద్రాల వారిగా కమిషనింగ్ పూర్తిచేయాలన్నారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తప్పనిసరిగా అమలయ్యేలా చూడాలన్నారు. కమిషనింగ్ కేంద్రంలో సీసీ కెమెరాల పర్యవేక్షణలో పటిష్ట భద్రత ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జనగామ నియోజకవర్గానికి చెందిన 278 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి 25 శాతం రిజర్వుతో కలుపుకొని1042 బ్యాలెట్ యూనిట్లు, 347 కంట్రోల్ యూనిట్లు, 40 శాతం రిజర్వుతో కలుపుకొని 389) వీవీ ప్యాట్ లను 32టెబుల్స్ ద్వారా కమిషనింగ్ ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఆర్వో, ఆర్డీఓ డి. కొమురయ్య, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి, జెడ్పీ సీఈఓ అనిల్ కుమార్, తహసీల్దార్ వెంకన్న, ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.







## కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలి

### కట్కూరి స్రవంతి దేవేందర్ రెడ్డి



పరకాల, మే 06 , మేజర్ న్యూస్: కడియం కావ్యకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పరకాల మండలం నాగారం గ్రామ మాజీ సర్పంచ్ కట్కూరి స్రవంతి దేవేందర్‌రెడ్డి కోరారు. సోమవారం ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు నాగారం, పైడిపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ మహిళా కార్యకర్తలతో కలిసి ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఐదు న్యాయ గ్యారంటీలు వివరిస్తూ చేతి గుర్తు కు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు . కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎన్నికల ఖర్చుల వివరాలు అందజేయాలి




### కేంద్ర ఎన్నికల వ్యయ పరిశీలకులు ఏ. దిలిబన్, ధీరజ్ సింగా

### అభ్యర్థుల ఎన్నికల వ్యయాల తనఖీ

హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 06 , మేజర్ న్యూస్: పార్లమెంట్ ఎన్నికల పోటీలో ఉన్న అభ్యర్థులు ఎన్నికల ఖర్చుల వివరాలను ఖచ్చితంగా అందజేయాలని కేంద్ర ఎన్నికల పరిశీలకులుఏ. దిలిబన్, ధీరజ్ సింగా లు అన్నారు. ఎన్నికల వ్యయ పరిశీలన లో భాగంగా రెండవ విడతలో సోమవారం వరంగల్ కలెక్టరేట్ కార్యాలయంలో అభ్యర్థులు ఇప్పటివరకు నిర్వహించిన వ్యయ సంబంధిత రిజిస్టర్ లను ఎక్స్ పెండేచర్ అబ్జార్వర్లు తనఖీ చేశారు. ఎన్నికల బరి లో ఉన్న 42 మంది అభ్యర్థులలో 38 మంది వారు నిర్వహిస్తున్న ఎన్నికల ఖర్చుల సంబంధిత రిజిస్టర్ లను సమర్పించగా తనఖీ చేయడం జరిగిందని, ప్రజా ప్రాతినిధ్య చట్టం సెక్షన్ 77 ప్రకారం అభ్యర్థులు విధిగా హాజరై ఎన్నికల ఖర్చులు పరిశీలించుకోవాలని, హాజరు కానీ 10 మంది అభ్యర్థులకు నోటిసులు అందజేయడం జర్గుతుందని తెలిపారు.ఈ నెల 10 వ తేదీన మూడవ దఫా పరిశీలనకు పోటీలోనున్న అభ్యర్థులు ఎన్నికల ఖర్చుల రిజిస్టర్లతో తప్పకుండా హాజరు కావాలని, లేనిచో ప్రజా ప్రాతినిధ్య చట్టం సెక్షన్ 10ఏ క్రింద అభ్యర్థులు మూడు సంవత్సరాల పాటు ఎలాంటి ఎన్నికల్లో పోటీ చేయకుండా అనర్హులుగా ప్రకటించడం జరుగుతుందని ఎన్నికల వ్యయ పరిశీలకులు తెలిపారు. ఎన్నికల ప్రచారం దృష్ట్యా అభ్యర్థులే కాకుండా వారి సంబంధిత ఏజెంట్లు కూడా ఇట్టి వ్యయ సంబంధిత రిజిస్టర్లను పరిశీలనకు అందజేయవచ్చని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా వ్యయ పరిశీలన నోడల్ అధికారి రామిరెడ్డి, జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి,7 అసంబ్లీ సెగ్మెంట్లలో ని సహాయ వ్యయ అధికారులు, పోటీ చేసే అభ్యర్థులు, వారి ప్రతినిధులు, ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.



## మీ భారం బాధ్యత నాది..

# కాంగ్రెస్ గెలుపు మీది



### ఎమ్మెల్యే భూక్యమురళి నాయక్

### గడప గడప ప్రచారంలో ఎమ్మెల్యే

నెల్లికుదురు మే 6 మేజర్ న్యూస్(సూర్య) మీ భారం బాధ్యత నాది కాంగ్రెస్ పార్టీ గెలుపు మీది అనిమహబూబాబాద్ శాసనసభ్యులు మురళి నాయక్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లోనిగడప గడపకు వెళ్లి ఎంపీ అభ్యర్థి పోరికబలరాం నాయక్ గెలుపును అత్యధిక మెజారిటీతో ఇవ్వాలని ప్రచారం నిర్వహించి,అనంతరంఉపాధి హామీ పథకంలోగ్రామ శాఖ అధ్యక్షులు రత్నపురం యాకయ్య ఆధ్వర్యంలో ఎన్నికలప్రచారాన్ని నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూకేంద్రంలో గెలిచేది కాంగ్రెస్ పార్టీ అనిరాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిబలరాం నాయక్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించి,కేంద్ర రాష్ట్ర నిధులతో అభివృద్ధినిమన కైవసం చేసుకోవాలనిఅన్నారు.గతంలో ఉపాధి హామీ ప్రవేశపెట్టిందే సోనియాగాంధీ అనిఅలాంటి కాంగ్రెస్ పార్టీనిఅత్యధిక మెజారిటీ ఇవ్వాలని అన్నారు.కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ గెలిచిన వెంటనే ఉపాధి హామీ రోజు వేతనంగా 400 రూపాయలు పెంచేలా చేస్తామని అన్నారు.ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేఅభివృద్ధిలో అక్రమాలకు పాల్పడకుండా నిజాయితీగాపని చేసేది కాంగ్రెస్ పార్టీ అనిఅన్నారు.ఈ కార్యక్రమంలోబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదవ రెడ్డి,సీనియర్ నాయకులు సత్యపాల్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి వెంకటేశ్వర్లు,డిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్,మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్,మండల



వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరి కుంట్ల మౌనేందర్,మండల సీనియర్ నాయకులుపులి వెంకన్న,లింగ్యానాయక్,పట్నం శెట్టి నాగరాజు,జిలకర యాలాద్రి,జాగిరి యాకసాయిలు, మాజీ ఉపసర్పంచ్ గుండ్లపల్లియాకయ్య,వరిపెల్లి పూర్ణచందర్, వెన్నం క్రాంతి కిరణ్,సలుగు వీరేష్,మాజీ ఎంపిటిసి గుగులోతు నరేష్,మైనారిటీ సెల్ మండల అధ్యక్షులుఅజ్గర్ అలీ,రమేష్,పులి సాంబయ్య,పులి శ్రీను,మాది రాజేష్,డాక్టర్ వెంకటేశ్వర్లు,కొంపల్లి శ్రీశైలం,శ్రీకాంత్ యాదవ్,ఆకుల నాగన్న,గొట్టుముక్కుల నరేందర్,ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మాయమాటలు నమ్మొద్దు

### మాలోత్ కవిత గెలుపుకై గడపన గడపన

### విస్తృత ప్రచారం

### బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తోట లాలయ్య

కురవి మే 6, మేజర్ న్యూస్ (సూర్య): కాంగ్రెస్ పార్టీ మాయమాటలు నమ్మొద్దని బి ఆర్ ఎస్ పార్టీ కురవి మండల అధ్యక్షులు తోట లాలయ్య అన్నారు.సోమవారం రాజోలు గ్రామం లో మాలోత్ కవిత గెలుపు కోరుతూ గడప గడపన విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా లాలయ్య మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పాలనలో సంక్షేమ పథకాలతో సబ్బండ వర్గాల ప్రజలు అభివృద్ధి చెందారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత  ఇచ్చిన హామీలు నెరవేర్చక పోవడంపై ప్రజలు తీవ్రమైన అసంతృప్తిని వెళ్లగక్కుతున్నట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఆరు గ్యారంటీ ల పై మాట మార్చి ,ఇచ్చిన హామీలకు తనకు సంబంధం లేదంటూ, ఆరు  గ్యారంటీలు అమలు కావాలంటే 25 సంవత్సరాలు పడుతుందని మీడియా సమక్షంలో చేసిన వ్యాఖ్యలు చూస్తుంటే రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీకి  ప్రజా సంక్షేమం కై ఉన్న చిత్తశుద్ధి ఏ పాటిదో అర్థం చేసుకోవచ్చని అన్నారు.మోసపూరిత హామీలిచ్చిన పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు  కాంగ్రెస్ పార్టీ కి  కర్రు కాల్చి వాత పెడతారని ఆయన అన్నారు .కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ షేక్ మస్తాన్ పార్టీ అధ్యక్షులు ఈడిగపల్లి వీరేందర్ ,పోతుల రామ్మూర్తి ,రాజగోల్ల సత్యనారాయణ పోచారపు నాగేశ్వరరావు పోచారపు ఉప్పలయ్య గుంటక.యాదగిరి షేక్. సైదులు సూరంగోపాల్ రెడ్డి మేకల మల్లయ్య మేకల రామన్న కేదాసు. వెంకన్న నల్ల .ఉపేందర్ గుద్దేటి.కమలాకర్ నాయకులు బసవ తేజ గద్దల వినోద్ చెవుల వెంకన్న పడాల మల్లయ్య షేక్ నాసర్ సలిగంటి వీరన్న ఆలకుంట్ల మల్లేష్ బసవ వెంకన్న రాజగొల్ల వెంకన్న షేక్ యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.





### యువత ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

### జిల్లాలో విస్తృతంగా స్వీఫ్ ప్రచారం కార్యక్రమాలు

మహబూబాబాద్, టౌన్, మే 06, మేజర్ న్యూస్ (సూర్య): యువత, ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవాలి సోమవారం నాడు, మహబూబాబాద్ పట్టణం లోని ధర్మన్నకాలనీలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశాల మేరకు స్వీఫ్ యాక్టివిటీస్, సాంస్కృతిక సారధి కళాకారుల ప్రదర్శనలు, ఇంటి ఇంటి ప్రచార రథాలు స్వయం సహాయక సంఘాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు, స్వీఫ్ నోడల్ అధికారి జనుగు మరియన్న, జిల్లాలో ఉన్న పురపాలక సంఘాలు, గ్రామ పంచాయితీ, కాలేజీలు, రైల్వే స్టేషన్స్, బస్ స్టేషన్లు, పరిధిలలో విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని, వార్డులు, గ్రామాలకు,పురపాలక సంఘాలకు ప్రత్యేక అధికారులను నియమించి పకడ్బందీగా కార్యక్రమాలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు, జిల్లా ఎన్నికల ప్రచారం స్టార్ క్యాంపైనర్ జబర్దస్త్ రాజమౌళి, స్పెషల్ ప్రకటనలు, వాయిస్ మెసేజ్ లు, ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు, ప్రతీ ఒక్కరితో ఓటర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారినీ బి. ప్రేమలత, సాంస్కృతిక సారధి బృందం సభ్యులు మెరుగు రవీందర్, బండ వెంకన్న, ఆశ, కార్యకర్తలు, ఏఎన్ఎం లు, తదితర పాల్గొన్నారు.

### బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా

## ప్రతి కార్యకర్త పనిచేయాలి

### బిఆర్ఎస్ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి



రాయపర్తి ఏప్రిల్ 6 (మేజర్ న్యూస్ సూర్య): వచ్చే వరంగల్ పార్లమెంటు ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి మల్లెపాక సుధీర్ కుమార్ గారిని అత్యధిక మెజార్టీతో గెలిపించి బి ఆర్ ఎస్ పార్టీ సత్తా చాటాలని బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి కోరారు పార్లమెంట్ ఎన్నికల ప్రచార కార్యక్రమాలలో భాగంగా సోమవారం మండల కేంద్రంలో పాటు మైలారం గ్రామాలలో బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ ప్రచారంలో బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి జెడ్పిటిసి రంగు కుమార్ పాల్గొని బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి మారేపల్లి సుధీర్ కుమార్ గారిని అధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అబద్ధపు ప్రచారాలతో కల్లబొల్లి మాటలు చెప్పి గద్దెనెక్కిందన్నారు వారు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చడంలో విఫలమయ్యారన్నారు ప్రజలు కాంగ్రెస్ పార్టీ మాటలను నమ్మే పరిస్థితులలో లేరన్నారు బిజెపి పార్టీకి ఓటు అడిగే నైతిక హక్కు లేదన్నారు కేంద్రంలో బిజెపి పార్టీ ప్రభుత్వ పరిపాలనలో విఫలమైందన్నారు ఈ పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ బిజెపి పార్టీలకు గట్టి గుణపాఠం చెప్పి బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థిని అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు వారి వెంట బి ఆర్ ఎస్ నాయకులు ఆకుల సురేందర్రావు మండల కోఆప్షన్ అషారఫ్ గాదె రవీందర్ రెడ్డి గారే నరసయ్య ఎలమంచిలి శ్రీనివాసరెడ్డిమల్లయ్య తదితరులు పాల్గొన్నారు



## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కొరకు జోరుగా ప్రచారం

### మాజీ ఎంపీపీ, తక్కలపల్లి రవీందర్ రావు



ఖానాపూర్ మే 06, సూర్య న్యూస్ : ఖానాపూర్ మండలంలోని అయోధ్య నగర్ అశోక్ నగర్ గ్రామంలలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారం ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ వరంగల్ డీసీసీ అధికార ప్రతినిధి తక్కల్లపల్లి రవీందర్ రావు. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ గెలుపు ఖాయం అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ గ్రామ పార్టీ అధ్యక్షులు ఎల్ది శ్రీనివాస్, జాడి అచ్యుతం, ప్రవీణ్ రావు,యాకన్నా, మురళి, అనిల్,, రాజు, రాజేందర్, మోహన్,పార్టీ ముఖ్య బాధ్యులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగినది.

# ఎన్నికల నిర్వహణలో ఈవీఎం, వీవీ ప్యాట్ల కమిషనింగ్ ఎంతో కీలకం

## వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ జనరల్ అబ్జర్వర్ బండారి స్వాగత్ రణ్వీర్ చంద్

జనగామ అర్బన్ , మే 06, మేజర్ న్యూస్: పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని పాలకుర్తి మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న ఈవీఎం, వీవీ ప్యాట్ ల కమిషనింగ్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఏఆర్వో, అదనపు కలెక్టర్ రెవెన్యూ రోహిత్ సింగ్ లతో కలిసి వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ జనరల్ అబ్జర్వర్ బండారి స్వాగత్ రణ్వీర్ చంద్ పర్యవేక్షించారు.ఈ సందర్భంగా జనరల్ అబ్జర్వర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో ఈవీఎం, వీవీ ప్యాట్ల కమిషనింగ్ ప్రక్రియ ఎంతో కీలకమని పేర్కొన్నారు. కమిషనింగ్ చేసే ముందు ప్రతి ఈవీఎం, వీవీ ప్యాట్ లను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. బ్యాలెట్ యూనిట్లలో అభ్యర్థుల గుర్తులు స్పష్టంగా కనిపించేలా బ్యాలెట్ పేపర్ ను సక్రమంగా అమర్చాలన్నారు. అదే విధంగా కంట్రోల్ యూనిట్లు, బ్యాలెట్ యూనిట్లకు ట్యాగింగ్ చేసేటప్పుడు పోలింగ్ కేంద్రాల నంబర్లను జాగ్రత్తగా పరిశీలించి, సీల్ వేయాలని సూచించారు.ఈ సందర్భంగా ₹ఎన్నికల అధికారి, కలెక్టర్₹మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గానికి చెందిన 296 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి 25





శాతం రిజర్వుతో కలుపుకొని 1110 బ్యాలెట్ యూనిట్లు, 370కంట్రోల్ యూనిట్లు, 40 శాతం రిజర్వుతో కలుపుకొని 414 వీవీ ప్యాట్ లను 36 టెబుల్స్ ద్వారా కమిషనింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేశం, ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ త్యాగాల పార్టీ....మోడీ పాలనలో రైతులకు అన్యాయం

కాంగ్రెస్ పార్టీ పరకాల నియోజకవర్గ ఇంచార్జి కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి

ఫోన్ ట్యాపింగ్ భూకబ్జాలకు కేరాఫ్ కల్వకుంట్ల కుటుంబం

భారతీయ జనతా పార్టీకి ఓటు వేసి మన భవిష్యత్తుని ఆగం చేసుకోవద్దు

10 సంవత్సరాల నరేంద్ర మోడీ ప్రభుత్వం తెలంగాణకు చేసిందేమీ లేదు

డాక్టర్ కడియం కావ్య ను నిండు మనసుతో ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలి



ఆత్మకూర్ మే 06, (సూర్య న్యూస్): కాంగ్రెస్ పార్టీ మాటల ప్రభుత్వం కాదని,చేతల ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ పరకాల నియోజకవర్గ ఇంచార్జి కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి అన్నారు.సోమవారం రోజున ఆత్మకూర్ మండల కేంద్రంలో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి కడియం కావ్య చేతి గుర్తు పై ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా వెంకట్రాం రెడ్డి మాట్లాడుతూ...వరంగల్ జిల్లాలో 35 ఏళ్ల తర్వాత ఒక మహిళకు అవకాశం వచ్చిందని,సేవే లక్ష్యంగా కడియం కావ్య పేదలకు వైద్యం అందిస్తుందని,ప్రజలకు మరింత సేవ చేయాలనే లక్ష్యంతో మీ ముందుకు వచ్చిన కావ్యను గెలిపించాలని అన్నారు.పరకాల నియోజకవర్గం నుండి 1 లక్ష మెజారిటీ ఇవ్వాలని కోరారు.బిజెపి అధికారంలోకి వస్తే ప్రజలకు కష్టాలు తప్పవని అన్నారు.రాజ్యాంగంలోని హక్కులను కాలరాసేందుకు బీజేపీ ప్రయత్నం చేస్తోందని,రాజ్యాంగంలో ఏదైనా మార్పు జరిగితే ప్రతి ఒక్కరిపై ప్రభావం చూపుతుందని,ప్రజలు గౌరవప్రదమైన జీవితాన్ని గడపలేరని,వారి హక్కులు,ప్రశ్నించే హక్కును కోల్పోతామని తెలిపారు.అదేవిధంగా ఉద్యోగాలు ఇస్తామని కేంద్రంలో బీజేపీ రాష్ట్రంలో బీఆర్ఎస్ యువతను మోసం చేసిందని అన్నారు.నిరుపేదల కోసం ఆలోచించే ప్రభుత్వం....ఒక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని అన్నారు.ప్రతి పేద మహిళ బ్యాంకు ఖాతాలో ప్రతి ఏటా లక్ష రూపాయలు జమ చేస్తామని,కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వంద రోజుల ఉపాధి కూలీ పని దినాలను 200 రోజులకు పొడిగిస్తామన్నారు.రోజువారి కూలీ 4 వందలకు పెంచుతామని అన్నారు.లాభాల బాటలో నడుస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను, ఆస్తులను ప్రైవేటీకరణ పేరుతో కార్పొరేట్ సంస్థలకు ధారాదత్తం చేసేందుకు మోదీ సర్కారు కంకణం కట్టుకుందని తెలిపారు.వరంగల్ ఆరు ముక్కలు చేసిన బీఆర్ఎస్ ను బొందపెట్టినట్టే ఈ ఎన్నికల్లో బిజెపిని బొంద పెట్టాలని అన్నారు.కాంగ్రెస్ పార్టీ త్యాగాల పార్టీ అని,మోడీ పాలనలో రైతులకు అన్యాయం జరిగిందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ మహిళలకు పెద్ద పీట వేసిందని తెలిపారు.వర్ధన్నపేట భూములను మింగిన ఆరూరికి నియోజకవర్గ ప్రజలు చెంప చెల్లుమనిపించారని గుర్తు చేశారు.పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి మరోసారి బుద్ధి చెప్పాలని కడియం కావ్యను మీ ఇంటి బిడ్డగా ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు